

19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,10 డిశంబర్ 2025

8 పేజీలు


### జిల్లా అభివృద్ధికి నూతన పారిశ్రామిక వేత్తలు

# ముందుకు రావాలి

- మౌలిక సదుపాయాలు,
బ్యాంకు రుణాలు మంజూరుకు శ్రద్ధ తీసుకోవాలి





**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి, ఇన్వెస్టర్లతో ముఖాముఖి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం,ఆక్వారంగాలలో అభివృద్ధి సంత ృప్తికరంగానే ఉన్నదని,పారిశ్రామికంగా అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. జిల్లాలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని,నూతన పరిశ్రమల స్థాపనకు అనుమతులు, బ్యాంకు రుణాలు మంజూరు, మౌలిక వసతుల కల్పనలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లాలో పర్యాటక రంగం అభివ ృద్ధిలో భాగంగా అబ్సింక హొటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రతినిధులు పేరుపాలెం బీచ్ లో బీచ్ ఫ్రంట్ రిసార్ట్స్ ఏర్పాటుకు టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా సుమారు 30ఎకరాలభూమినిమంజూరు చేయవలసిందిగా కోరగా సంబంధిత రెవిన్యూ అధికారులతో అవకాశాలను పరిశీలించి తెలియ జేస్తామన్నారు. అనంతరం జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో పరిశ్రమలశాఖ ప్రగతిపై సమీక్షిస్తూ అక్టోబర్ 30 నుండి నేటి వరకు వివిధ శాఖల అనుమతుల కోసం 1,218 దరఖాస్తులురాగా1,170దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, మరో 48 దరఖాస్తులు పరిష్కరించవలసి ఉందన్నారు. ఎమ్.ఎస్.ఎం.ఇలు, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక ప్రోత్సాహక

- తరువాయి 2లో..

### విద్యార్థులకు

# ఏఐ నైపుణ్యాలు

- ఎంపీ పుట్టా మహేష్ చొరవతో రూ.2.5 కోట్ల సిఎస్ఆర్ నిధులు మంజూరు
- ఇటీవలే ఏలూరు ఆసుపత్రికి రూ.1కోటి విలువైన వైద్య పరికరాలు అందజేత

**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు కూడా నడుం బిగించారు. పార్లమెంట్ పరిధిలో ఎంపిక చేసిన ఉన్న 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ11 కాలేజీలు, పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేసేందుకు అయ్యే ఖర్చును భరించవలసిందిగా ఓఎన్జీసీ సంస్థతో మాట్లాడి పుట్టా మహేష్ కుమార్ ఒప్పించారు. ఎంపీ విజ్ఞప్తి మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఏఐ కంప్యూటర్ ల్యాబుల ఏర్పాటు కోసం రూ. 2.5 కోట్లు ఇచ్చేందుకు ఓఎన్జీసీ సంస్థ అంగీకరించింది. దీనితో ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో 11కాలేజీలు,పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో



భాగంగా ఏలూరు,జంగారెడ్డిగూడెం,కామవరపుకోట, కైకలూరు,చింతలపూడి, బుట్టాయిగూడెం,నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఏలూరు, బుట్టాయిగూడెం, జంగారెడ్డిగూడెం,రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వచ్చే జనవరి నాటికి ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు కానున్నాయి.

- తరువాయి 2లో..

### టిడిపి,జనసేన కార్యాలయాల్లో ముఖ్య నేతలను కలిసిన

# మంత్రి వాసంశెట్టి





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంకి, జనసేన పార్టీ కార్యాలయానికి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా బాబ్జి,శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసులను కలిశారు. మర్యాదపూర్వకంగా

- తరువాయి 2లో..

### పోలవరం మార్కెట్ కమిటీ పూర్తిస్థాయి

# నియామకాలు ఎప్పుడో ?

- 4 నెలల క్రితమే ఛైర్మన్ నియామకం
- డైరెక్టర్లు, వైస్ ఛైర్మన్ ఎంపికపై కుదరని ఏకాభిప్రాయం
- ఉపాధ్యక్ష పదవి కోసం జనసేన, బీజేపీలు పట్టు !

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ మెట్ట ప్రాంత మండలాలు భాగంగా ఉన్న పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పూర్తి స్థాయిలో నియామకం జరగకపోవటంతో అధికార కూటమి పార్టీలలో ఆశావహ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎస్టీ వర్గాల వారికి కేటాయించిన ఈ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి టి.నర్సాపురం మండలానికి చెందిన తెలుగుదేశంపార్టీ ఎస్టీ నాయకుడు కొత్త రామారావును ప్రభుత్వం గత ఆగస్టు నెలలో నియమించింది. అయితే కమిటీ పాలక వర్గంలోని 13మంది డైరెక్టర్లును నియమించడంలో కూటమిలోని మూడు పార్టీల నుంచి, నాయకుల పేర్లను ఎంపిక చేసే బాధ్యతను స్థానిక ఎమ్మెల్యే చిర్రిబాలరాజు(జనసేన)టీడీపీ నియోజక వర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులకు టీడీపీ అధిష్టానం అప్పగించింది. వారిద్దరూ చర్చించుకొని కూటమిలోని మూడు పార్టీల నుంచి నాయకుల పేర్లను డైరెక్టరు పదవులకు ఎంపిక చేసి,



జాబితాను ప్రభుత్వానికి పంపవలసిఉంది. అయితే ఈఎంపిక విషయంలో ఇరువురి మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో గత 4నెలలుగా ప్రతిష్టంభన ఏర్పడినట్లు ఆయా పార్టీవర్గాలు చర్చించుకుంటున్నాయి. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్ష పదవిని బీజేపికి ఇవ్వడానికి టీడీపీ మాట ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే,ఆ ఉపాధ్యక్ష పదవి తమ జనసేన

- తరువాయి 2లో..

### టెట్ పరీక్షల నిర్వహణకు

# పటిష్ట ఏర్పాట్లు

- అధికారులకు జేసి
డా.ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరగనున్న 'టెట్' పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. 'టెట్' పరీక్ష నిర్వహణపైసంబంధిత శాఖల అధికారులపై మంగళవారం టెలి కానారేన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ 'టెట్' పరీక్ష ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు రెండు

- తరువాయి 2లో..

# వృద్ధాశ్రమంలో వైయస్ భారతి పుట్టినరోజు వేడుకలు





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** వైసీపీ రాష్ట్ర రైతు విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ (ఆక్వా కల్చర్) వడ్డీ రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి వైయస్ భారతి పుట్టినరోజు వేడుకలు పడాల వృద్ధాశ్రమంలో నిర్వహించారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులతో కేక్ కట్ చేయించి,వారిని వడ్డీ రఘురామ్ సత్కరించారు.అనంతరం వృద్ధాశ్రమంలో అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండే లక్షణాన్ని పోనికి పుచ్చుకున్న మహిళ భారతిని,ఎన్ని కష్టాలు వచ్చినా ఎప్పుడూ చలించకుండా పేదలకు,ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తి భారతి అని కొనియా డారు.

ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఎంపీపీ శేషులత, కొప్పుల వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీను,ఎంపీటీసీలు దారపురెడ్డి దుర్గ దేవి, మార్లపూడి సుబ్బారావు,వీరమళ్ళ వెంకన్న, సర్పంచ్ ఎలిపే గాంధీ, మాజీ సర్పంచ్లు వింజుమూరి శ్రీనివాస్, మాకరాజు సతీష్,మాకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, రెడ్డి రమేష్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఐ నేత బాలకృష్ణ మృతికి టీవీఎస్ రాజు సంతాపం

**కామవరపుకోట, మేజర్న్యూస్:** సిపిఐ ఏలూరు జిల్లా సమితి సభ్యుడు. ఏఐటియుసి జంగారెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్షుడు పెసనగంటి బాలకృష్ణ మృతికి సిపిఐ కామవరపుకోట మండల కన్వీనర్ తాడిగడప వెంకట సత్తిరాజు (టీవీఎస్.రాజు) ప్రగాఢ సంతాపం తెలిపారు.బాలకృష్ణ సిపిఐ కార్యకలాపాల్లో ప్రజాసంఘాల ఉద్యమాలను ముందుండి నడిపే వారన్నారు.పార్టీ శ్రేణులను, కార్మిక సంఘాలను సమన్వయంతో కార్యకలాపాలు నిర్వహించే వారని, కళాకారులను ఎంతో ఇష్టపడేవారని గుర్తు చేసుకున్నారు.

బాలకృష్ణ మృతి జంగారెడ్డిగూడెం సీపీఐ శాఖకు తీరని లోటన్నారు. అలాగే మండల శాఖ అధ్యక్షుడు కరేటి నరసింహులు, నాయకులు కరేటి పెద్దిరాజు, జొన్నకూటి సుబ్బారావు, పెండ్లి నాగమణి, బొడ్డు సిద్దు కూడా తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

### నల్లల తమ్మయ్య చెరువు మరమత్తు పనులు చేపట్టాలని రైతులు ఆవేదన..

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం యర్రవరం లోగల నల్లల తమ్మయ్య చెరువు పల్లపు, మెరక, నీటి సరఫరా అయ్యే కుచాలు శిధిలావస్థకు గురి అవుతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయకట్టు రైతు మైరాల కనకారావు మాట్లాడుతూ సుమారు 654 ఎకరాల వ్యవసాయ పంట పొలాలకు ఈ చెరువు ద్వారాసాగు నీరందేదని తెలిపారు. రాను రాను ఈ చెరువు పొర్లు, పల్లపు, మెరక కుంచాలు శిధిలం అవుతున్నా సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించకపోవడం దురదృష్టకరమని రైతులు వాపోతున్నారు. నీటిపారుదల అధికారుల పర్యవేక్షణ లోపంతో నల్లల తమ్మయ్య చెరువు ఆక్రమణలకు గురవుతుందని తెలిపారు. వర్షాకాలంలో పంటలు మునిగిపోవడం, నీటి ఎద్దడి సమయంలో చెరువులో నీళు లేకపోవడం ఈసమస్యల వల్లే జరుగుతున్నాయని ఆవేదన చెందారు. యర్రవరం నుండి పేరవరం గ్రామానికి రైతులు రాకపోకలు జరిపేందుకు ఈ చెరువు వద్ద చెక్ డాం కడితే రెండు గ్రామాలు రైతులకు వీలుగా ఉంటుందని సూచించారు.చెరువులో పెరుగుతున్న గుర్రపు డెక్కను తొలగించి మరమ్మతులు చేపట్టి రైతులకు నీరదించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

## భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**పెద్దాపురం, రూరల్,మేజర్న్యూస్ :** దివ్యాంగులను చులకన భావంతో చూడవద్దని వారిచే అద్భుతాలు సృష్టించవద్దని, ఎంతోమంది ఉద్యోగాలు పొంది, ఉన్నత స్దానాలలో ఉన్నారని, తహశీల్దార్ సిహెచ్.వెంకట లక్ష్మీ తెలిపారు. మంగళవారం పెద్దాపురం పట్టణంలోని మహాత్మా గాంధి మున్సిపల్ స్కూల్లో గల భవిత కేంద్రం వద్ద ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం, మహాత్మా గాంధి మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ప్రధానొపాధ్యాయురాలు కె.పద్మశ్రీ అధ్యక్షతన, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్రెడ్డి, బి.ఆనందరావు, ఐఇడిఎస్ఎస్ టీచర్ భవానిల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వం కల్పించే సదుపా యాన్ని వినియోగించుకుని, పిల్లల అభివృద్దికి వారి తల్లితండ్రులతో పాటు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆమె తెలిపారు. పెద్దాపురం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తటవర్తి సత్యనారాయణ, దివ్యాంగ పిల్లలకు గిఫ్టులు ఇవ్వడం జరిగింది. డా.ఎస్.ఎన్.మూర్తి భవిత కేంద్రంలో పిల్లలకు రూ.5వేల విలువ గల స్పోర్ట్స్ కిట్ను, మండల యుటిఎఫ్ అర్బన్ వారు ప్రొగ్రామ్కు అయ్యే ఖర్చులు సహాయం చేయడం జరిగింది. అనంతరం స్పోర్ట్ మీట్లో విజేతలకు తహశీల్దార్ వెంకటలక్ష్మీ చేతుల మీదుగా మెడల్స్, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డా.బి.అపర్ణ, సిఆర్పిలు, మండల విద్యాశాఖ సిబ్బంది ప్రకాష్, మూర్తి, పాల్గొన్నారు. పెద్దాపురం ఫేస్బుక్ గ్రూప్ సభ్యులు దివ్యాంగ విద్యార్ధులకు, తల్లితండ్రులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

# పోలవరం మార్కెట్ కమిటీ పూర్తిస్థాయి నియామకాలు ఎప్పుడో ?

మొదటిపేజి తరువాయి

వారికే ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బాలరాజు పట్టుబడుతున్నట్లు,ఈ కారణంగానే ఏకాభిప్రాయం కుదరక 13 మంది డైరెక్టర్ల పూర్తిస్థాయి ఎంపికపై ప్రతిష్టంభన ఏర్పడిందని,టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. నియోజక వర్గంలో (మార్కెట్కమిటీ పరిధిలో) పోలవరం, బుట్టాయ గూడెం,కొయ్యలగూడెం, జీలుగుమిల్లి, టి.నరసాపురం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు ఉన్నాయి.కమిటీలో 13మంది డైరెక్టర్లకు మాత్రమే అవకాశం ఉంది. వారు కాక స్థానిక సర్పంచ్ను, ఒక సొసైటీ అధ్యక్షుడును ఎక్స్-ఆఫిషియో సభ్యునిగా కమిటీ పాలక వర్గంలో ఉంటారు.మొత్తం 13మంది డైరెక్టర్లలో వ్యాపార వర్గానికి చెందిన ఒకరికి ఎంపిక చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.ఈ13మంది డైరెక్టర్ల ఎంపికలో 3పార్టీలకు చెందిన వారి నుంచి, 7మండలాల నుంచి ఆయా దామాషా ప్రకారం ఎంపిక చేయడం కత్తిమీద సామే అవుతుంది. జనసేన నుంచి ఎమ్మెల్యే బాలరాజు,టీడీపీ నుంచి ట్రైకార్ చైర్మన్ పదవిలో బొరగం శ్రీనివాసులు ఉన్నారని,అందువల్ల బీజేపికి మార్కెట్కమిటీ ఉపాధ్యక్ష పదవి ఇవ్వాలని వాదన బలంగా వినిపిస్తుంది. అయితే జనసేనబాధ్యులు మాత్రం ఆ పదవిని ఎట్టి పరిస్థితుల్లోనూ తమ పార్టీ వారికే ఇవ్వాలని ఆ పార్టీ ముఖ్యప్రతినిధి పట్టుబడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఉపాధ్యక్ష పదవి విషయంలో కూటమిలోని మూడు పార్టీలుఎవరికి వారు పట్టు, విడుపు లేకుండా భీష్మించుకుని కూర్చోవడంతో పార్టీల కేడర్లో అసంతృప్తి వ్యక్తమౌతుంది.ఈ విషయమై పార్టీలలోని ఉన్నతస్థాయి నాయకులు దృష్టిసారించి ప్రతిష్టంభన తొలగేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని కింది స్థాయి నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లా అభివృద్ధికి నూతన పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

మొదటిపేజి తరువాయి

ప్యాకేజీ పాలసీ కింద 9 క్లెయిమ్స్కు సంబంధించి రూ.42 కోట్లను రియంబర్స్మెంట్, సబ్సిడీలుగా మంజూరు చేయడం జరిగిందన్నారు. పిఎంఈజీపి పథకం 2025-26 కింద యూనిట్ల స్థాపన మంజూరు కొరకు 242 దరఖాస్తులను బ్యాంకులకు పంపడంజరిగిందని, 207 యూనిట్లు స్థాపించడం జరిగిందని, బ్యాంకుల వద్ద పెండింగ్లో120దరఖాస్తులను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకోవలని సంబంధిత సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశ లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు. మంగపతి రావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఎం.రామ్ నాథ్ రెడ్డి, ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి,జిల్లా లేబర్ ఆఫీసర్ ఆకన లక్ష్మి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖఅధికారి ఎన్.విఅరుణ్కుమారి,జిల్లా అగ్నిమాపక శాఖఅధికారి బి.శ్రీనివాసరావు,పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏఐ నైపుణ్యాలు

మొదటిపేజి తరువాయి

ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఐటీ విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ విజన్కు అనుగుణంగా, ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రభు త్వ డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థు లకు ఆర్టిఫీషి యల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాలు నేర్పించి వారికి ఉన్నతమైన భవిష్యత్తు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నా నని చెప్పారు. ఇందులో భాగంగా మొదటి దశలో 7ప్రభుత్వ డిగ్రీకళాశాలలు,4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈఏఐ కంప్యూటర్ ల్యాబ్ల వల్ల కళాశాల,పాఠశాలల్లో చదువుతున్న సుమారు 3000మంది విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ సంబంధిత నైపుణ్యం నేర్చుకుని, తద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు.

## టిడిపి,జనసేన కార్యాలయాల్లో ముఖ్య నేతలను కలిసిన మంత్రి వాసంశెట్టి

మొదటిపేజి తరువాయి

కలిసిన సందర్భంలో వీరిని ప్రభుత్వ విప్పు బొలిశెట్టి శ్రీనివాసు,యువనేత బొలిశెట్టి రాజేష్మంత్రినిసత్కరించారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, గొర్రెల శ్రీధర్, పద్మనాభుని మురళి, సబ్బివిసు కృష్ణ మోహన్, గురుజు సూరిబాబు, సూర్పన వెంకటరావు, దాట్ల జగన్నాథరాజు, వీర్ల సత్యనారాయణ, శ్రీరాముల నాగేశ్వరరావు, అంబటి వాసు,మీరా,బోజంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

మొదటిపేజి తరువాయి

కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని,రోజుకు రెండుసమయాలలో జరుగుతుం దన్నారు. ఉదయం 9.30 నుండి12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30నిల నుండి 5 గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలనీ పోలీసు అధికారులను జేసీ ఆదేశించారు.

పరీక్ష సమయంలో విద్యుత్కు ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్సు సర్వీసులు ఏర్పాటుచేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని,పరీక్షకు హాజరయ్యే హాజరయ్యే అభ్యర్థుల ఫోటో కలిగిన హాల్ టిక్కెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని,హాల్టికెట్తోతోపాటు ఫోటో ఐడిని కూడా పరిశీలించాలన్నారు.వైద్య కేంద్రాలు ఏర్పాటుచేయాలని డిఎహెచ ఓని జేసీ ఆదేశించారు.

టెట్ పరీక్షల నిర్వహణ సమయంలో అభ్యర్థుల సందేహాల నివృత్తికి గాను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలనీ డీఈఓని జేసీ ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్రాజు,ఆర్టీసీ ఆర్ఎం షబ్నమ్, డిఎంహెచ్ఓ డా.అమృతం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏలూరులో అమ్మవార్ల జాతర ఏర్పాట్లపై సమీక్ష



– హాజరైన 3 కమిటీల పెద్దలు – అధికారులు

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు వన్ టౌన్ పరిధిలోని తూర్పు వీధి, పడమర వీధి,దక్షిణ వీధి అమ్మవార్ల జాతర కమిటీ పెద్దలతో ఆర్డీవో,టౌన్ డీఎస్పీ,వన్ టౌన్ సీఐ ,ఎమ్మార్వో ఉన్నతాధికారులు కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే జాతర ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులకు పలు కీలక సూచనలు,దిశానిర్దేశం చేయడం జరిగింది. సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు,సూచనలు జాతర బౌండరీస్ (పరిధుల) నిర్ధారణ 3 జాతర కమిటీల పెద్దలతో విడివిడిగా మాట్లాడి, ఆయా జాతరల పరిధులు,ఉత్సవాల నిర్వహణ స్థలాల సరిహద్దులపై స్పష్టత ఇవ్వడం జరిగింది. దీనివల్ల సంఘర్షణలకు తావు లేకుండా ఉత్సవాలు నిర్వహించుకోవచ్చు.రూట్ మ్యాప్ (మార్గ పటం) తయారీ ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా,శాంతి భద్రతల పర్యవేక్షణకు అనుగుణంగా ప్రతీ వీధి జాతర ఊరేగింపు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని కమిటీలకు సూచించారు.సీసీ కెమెరాల ఏర్పాటు ఊరేగింపు సమయంలో,జాతర పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి, పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కమిటీలకు ఆదేశించారు.

– అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ –ఊరేగింపు సమయంలో లేదా జాతర సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు (ఉదాహరణకు అశ్లీల నృత్యాలు, అక్రమ మద్యం సేవించడం, పేకాట మొదలైనవి) నిర్వహించకూడదని, చట్టాన్ని అతిక్రమించకూడదని కమిటీలకు స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది.శాంతి భద్రతలకు ప్రాధాన్యత జాతర ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా, కమిటీ సభ్యులు స్వయంగా పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది.ఈసమావేశం ద్వారా జాతర నిర్వహణలో కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధికారుల పాత్ర,చట్టపరమైన అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.

## 13 జరిగే జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి : న్యాయమూర్తి వాసంతి



నర్సాపురం,మేజర్ న్యూస్ : ఈ నెల 13న నర్సాపురంలోని అన్ని కోర్ట్ సముదాయాలలో జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవలసినదిగా ,అందుకు న్యాయవాదులు, పోలీస్ అధికారులు సహకరించవలసినదిగా నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి ఎ.వాసంతి తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన అన్ని క్రిమినల్ కేసులు,ఎక్సైజ్ కేసులు, మోటార్ వాహన ప్రమాద భీమా కు సంభంధించిన కేసులు, సివిల్ తగాదాలు, కుటుంబ తగాదాలు ఉభయ కక్షిదారులను సమన్వయ పరిచిరాజీ చేయబడునని బ్యాంక్, బి.ఎస్.ఎన్.ఎల్ కు సంభంధించిన ప్రీ లిటిగేషన్ కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. వర్చ్యువల్‌గా కూడా కేసులను రాజీ చేసుకొనే వెసులుబాటు ఈ జాతీయ లోక్ అదాలత్ కు ఉందన్నారు. ప్రతీ రోజు కోర్టు సముదాయంలో జరుగుతున్న మధ్యవర్తిత్వం ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని,పంతాలకు పోయి, సమయాన్ని, డబ్బును వృధా చేసుకోకుండా, త్వరితగతిన కేసుల నుండి విముక్తి పొందడానికి ఈ జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

## వేముల దీవిలో బాల్య వివాహ ముక్త్ భారత్



నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్: మండలంలోని వేముల దీవి పంచాయతీ ఈస్ట్ పంచాయతీ జిల్లా పరిషత్ హై స్కూల్లో బాల్యవివాహ ముక్తభారత్ కార్యక్రమం నిర్వహించారు. 100రోజుల కాంపెయిన్‌లో భాగంగా మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ బి. నెహెమ్యా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పేదరికం,బాల్య వివాహం పట్ల అవగాహన లేకపోవడం వల్ల బాల్య వివాహలు జరుగుతున్నాయని స్కూల్ పిల్లలకు వివరించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యా అభ్యసించాలన్నారు.చిన్ననాటి నుండి చదువుతోపాటు క్రమశిక్షణ అలవరుచు కోవాలన్నారు. బాల్యవివాహానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు ,అంగ న్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధితులకు రజక సంఘం ఆధ్వర్యంలో వితరణ



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : రజక కులానికి చెందిన నిరుపేద కుటుంబం పునుగుపాటి లక్ష్మీ పార్వతి పేగులలో స్టోన్స్ ఉండడం వల్ల అనారోగ్య పరిస్థితి.కొడుకు హరికిరణ్ తలలో బ్రెయిన్ ట్యూమర్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రజక సంఘం నాయకులు పట్టణ అపార్ట్మెంట్ వాచ్మెన్ అసోసియేషన్ వారు ,రజక సంఘం వాట్సాప్ గ్రూపుల ద్వారా ఇచ్చినవి కలిపి ఆ కుటుంబానికి 25వేల రూపాయలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఏపి ఎంఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చాటపర్తి పోసిబాబు మాట్లాడుతూ ఎంతోమంది పెద్దలు దాతలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఉన్నారని ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని

ఈ ఇద్దరికీ ఆసుపత్రి ఆపరేషన్ ,ఖర్చుల నిమిత్తం 5లక్షల వరకు అవుతుందని దయా హృదయం ఉన్న ప్రతి ఒక్కరు స్పందించాలని జిల్లాలో ఉండే రజక సంఘం సభ్యులు,రాజకీయ నాయకులు ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అపార్ట్మెంట్ వాచ్మెన్ అసోసియేషన్ నాయకులు సంపంగి నాని,మెట్ట సత్య నారాయణ ములగాల లక్ష్మణ్ తలుపుల సుబ్రహ్మణ్యం బెల్లంకి అప్పారావు పేట మాణిక్యం కంబాల రాంబాబు యండమూరి రమేష్ చిలంతరాజుల వెంకటేశ్వరరావు ములగాల మంగ కూచింపూడి కృష్ణకుమారి గుంపుల నాగరాజు కడకట్ల కోటేశ్వరరావు పల్లంట్ల సత్యనారాయణ బండి శ్రీను గుండె పల్లి దుర్గారావు పాలూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ జన్మదిన వేడుకలు



జంగారెడ్డిగూడెం మేజర్ న్యూస్ : పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ తెలుగుదేశం పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని రాజకీయంగా ముందుకు వెళుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజాసేవ ద్వారా గుర్తింపు పొందాలని పలువురు ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు స్థానిక పట్టణ టిడిపి కార్యాలయంలో మంగళవారం కిషోర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభినందించిన వారిలో కూటమి రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలతో సహా పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ సేవా సంఘాలు,మహిళా సంఘాలు, జర్నలిస్టులు,అధికారులు, సిబ్బంది, సొసైటీల ప్రెసిడెంట్లు, తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అమెరికా నుండి ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు కిషోర్ కు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ,టిడిపి సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు,శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టి బోయిన రామలింగేశ్వర రావు,దాకరాపు కృష్ణ, మహంకాళి రామ్మోహనరావు, మండల ప్రెసిడెంట్ కుక్కల మాధవ రావు,తూటికుంట రాము, పలువురు కౌన్సిలర్లు,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,తదితరులు ఉన్నారు. పలువురు కొండ్రెడ్డి కిషోర్ ను ఘనంగా సన్మానించారు.

## నేడు కోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కామవరపుకోట,మేజర్‌న్యూస్: కామవరపుకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జరుగుతుందని ఎంపీడీవో బి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశం ఎంపీపీ మేడవరపు వెంకట సత్యఛాయా విజయలక్ష్మి అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి మండలంలోని అందరూ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ అధికారులు హాజరు కానున్నారు. మండలంలోని వివిధ శాఖల వారీగా అభివృద్ధి పనులు, ప్రణాళికలపై చర్చ జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

## శరవేగంగా ఏలూరు - జంగారెడ్డిగూడెం రహదారి మరమ్మతులు



కామవరపుకోట, మేజర్‌న్యూస్: నాలుగేడేళ్లుగా ప్రయాణికులకు తీవ్ర నరకం చూపిస్తోన్న ఏలూరు – జంగారెడ్డిగూడెం రహదారి మరమ్మతుల పనులు ఎట్టకేలకు శరవేగంగా జరుగు తున్నాయి. పుల్లగట్లగూడెం –రావికంపాడు మధ్యలో 2 కిలోమీటర్లు, కామవరపుకోట సబ్‌స్టేషన్ నుంచి కిలారు ఫామ్స్ వద్ద 2 కిలోమీటర్లు,తడికలపూడి వద్ద 2 కిలోమీటర్లు మొత్తం 6 కిలోమీటర్ల వరకు 100 ఎంఎం కొత్త తారు రహదారిని వేస్తారు. మిగిలిన భాగంలో గోతులను పూడ్చి ప్యాచ్ వర్క్ చేయనున్నారు. 2022 ఎండీబీ వర్క్‌లో భాగంగా ఎప్పుడో పూర్తి కావాల్సిన ఈ రహదారి పనులు రెండున్నర సంవత్సరాల తర్వాత ఇప్పుడు పూర్తి కావొస్తున్నాయి.

రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు నరికేందుకు అనుమతులు ఆలస్యం కావడంతో ఈ పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ చొరవ తీసుకుని సంబంధిత శాఖాధికారులతో మాట్లాడడంతో చెట్లు నరికిన తర్వాత ఈ రహదారి మరమ్మతుల పనులు ఊపందుకున్నాయి.

ఎట్టకేలకు రహదారి పనులు జరుగుతుండడంతో ఇప్పటికైనా మా కష్టాలు తీరతాయన్న ఆశలతో మెట్ట ప్రాంత ప్రజానీకం ఆశలతో ఉన్నారు.

# తెలుగు రాష్ట్ర ప్రభుత్వల దృష్టికి 12 అంశాలతో కూడిన సమస్యలు



– రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలు ఆమోదం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 12 అంశాలతో కూడిన ఎజెండాను రూపొందించి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలా దృష్టికి తీసుకెళ్ళేందుకు,పార్టీలకతీతంగా వివిధ పార్టీలలో పనిచేసే నాయకులు, ప్రజాసంఘాల నాయకులతో 3వ జాతీయ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని జాతీయ దళిత సీనియర్ నాయకులు,అసెంబ్లీ స్థానాల పెంపసాధన సమితి డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు. స్థానిక ఎన్ఆర్ పేటలోని వీ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జాతీయస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం హరికృష్ణ అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో ఎన్ఎస్ఎఫ్‌డిసి పథకం ప్రవేశపెట్టి దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని,అదేవిధంగా ఎస్సీ చిన్నారుల విద్య అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల్లో ఎస్సీ బ్రైట్ స్టూడెంట్స్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారని, దాన్ని మరల ప్రారంభించాలని కోరారు. ఎస్సి ఉపకాల్లో ప్రధాన కులాల మాల మాదిగల తర్వాత ఉన్న రెల్లికులం వారికి రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలని,ఏపీ విభజన చట్ట ప్రకారం తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్లు పెంచాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్స్ రొటేషన్ పద్ధతి అమలు తీరును అధికారులు పరిశీలించి ఎస్సి,ఎస్టి,బిసిలకు అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు, భారత కరెన్సీపై అంబేద్కర్ చిత్ర పటం ముదిరించాలని, దళిత వాళ్లలో స్మశాన వాటికలు లేని చోట కేటాయించాలని,ఇంకా వివిధ అంశాలపై చర్చ అనంతరం సమావేశంలో పాల్గొన్న జాతీయ రాష్ట్రస్థాయి నాయకులు తీర్మానాలు చేశారు. 2బృందాలుగా ఏర్పడి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కలవాలని కలిసితీర్మాన అంశాలు తెలియజేయాలని నిర్ణయించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ ఆర్ఎస్ఆర్ మాస్టర్, మాజీ శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలీజా పలు విషయాలు మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి, ప్రాంతాల నుంచి 300 మందికి పైగా నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు. డిఈ దేవరకొండ వెంకటేశ్వర్లు,మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్,సంఘసంస్కర్త అలుగు ఆనంద్ శేఖర్,దళిత నాయకులు మున్నుల జాన్ గురునాథ్,పెరికే వరప్రసాదరావు,మెండెం సంతోష్ ,నేతల రమేష్ బాబు,మత్తే బాబి,పలివెల చంటి, సీటీవో మాముడూరి మహంకాళి,సొంగామధుసూదన్ రావు,జుజ్జువరపు రవి కుమార్, జనపనూరి జగదీష్ బాబు,మాజీ ఎంపీపీ నిమ్మకూరు కిరణ్, కార్పొరేటర్లు జుజ్జువరపు విజయ,డింపుల్ జోష్ ,సిపిఐ రాష్ట్ర నాయకులు బండి వెంకటేశ్వరరావు ,జాతీయ దళితనేతలు బుంగసంజయ్,సీఎం మంగ రాజు,విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ గ్రిటన్,ఏలూరు ఆటోనగర్ అధ్యక్షులు అరుణతారనాగేశ్వరరావు,ఎన్ఎల్‌పాల్,కాండ్రు సుధాకర్, మణిరాజ్, కార్పొరేటర్లు జుజ్జువరపు విజయనిర్మల,వివిధ సంఘాల నాయకులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఏఎంసి పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



– వ్యవసాయ మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీతకు చీదరాల దుర్గా పార్వతి వినతి

**గుంటూరు/జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** చింతలపూడి నియోజకవర్గానికి సంబంధించిన చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని 4మండలాలు జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, లింగపాలెం, చింతలపూడి మండలాల్లోని ప్రధాన సమస్యలపై క్యాటిల్ మార్కెట్ నిర్మించి రైతుకు ముఖ్యమైన పుంత రోడ్లు, లింక్ రోడ్లలో రైతాంగ పడుతున్న ఇబ్బందులలోనూ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత దృష్టికి ఏఎంసీ చైర్ పర్సన్ చీదరాల దుర్గా పార్వతి మధుబాబు తీసుకువెళ్లారు. వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో 9జిల్లాల మార్కెట్ యార్డ్‌ల చైర్మన్లతో వ్యవసాయ మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. సదస్సులో తాను పాల్గొన్నానని చింతలపూడి ఏఎంసీ పరిధిలోని సమస్యలను, అభివృద్ధికి,సౌకర్యాల కల్పన తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగిందని చైర్ పర్సన్ దుర్గా పార్వతి మంగళవారం మీడియాకు తెలిపారు. వీటిపై కమిషనర్ విజయ సునీత మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారని దుర్గా పార్వతి మధుబాబు తెలిపారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



**పోడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నంరాజు అన్నారు. పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై 55 బస్తాల పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో భాగంగా రైతులకు మంగళవారం పశువులదానాఅందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేసి పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అధిక ప్రాధాన్యతని ఇస్తుందని రత్నం రాజు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం లో మంత్రి రామానాయుడు కృషి వల్లనే పాడి రైతులకు ప్రభుత్వ 50 శాతం సబ్సిడీపైపశువుల దాన పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవళ్ళ ప్రసాద్, పాలవలస తులసి రావు, కుక్కల సత్యనారాయణ,యెల్లమిల్లి వెంకటరావు, రైతులకు అండగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నంరాజు అన్నారు. పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై 55 బస్తాల పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేసి పట్టించుకోలేదని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో దేవళ్ళ ప్రసాద్, పాలవలస తులసి రావు,కుక్కల సత్యనారాయణ, యెల్లమిల్లి వెంకటరావు, మేడిశెట్టి బుజ్జి,పెనుమత్స కాశిరాజు,వల్లూరి ప్రసాద్, గిరిగి గోపాల కృష్ణ, గుబ్బల శ్రీరామ్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారుమేడిశెట్టి బుజ్జి, పెనుమత్స కాశిరాజు, వల్లూరి ప్రసాద్, గిరిగి గోపాల కృష్ణ, గుబ్బల శ్రీరామ్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆచంట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పితాని



**పెనుగొండ,మేజర్ న్యూస్:** ఆచంట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,పొలిట్ బ్యూరో సభ్యులు శాసనసభహక్కుల కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ 73వ పుట్టినరోజు సందర్భంగా కొమ్ముచిక్కాల గ్రామంలో ఆయన నివాసంలో 60 కేజీల కేక్ కట్ చేసి బొకేలు, ఫ్రూట్స్ అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిలుకూరి ప్రసన్న కుమార్,టీడీపీ మండల కార్యదర్శి ఉప్పలపాటి చంటి ,గణపతినీడి వెంకట రామారావు, కంకటాల ఉదయ కృష్ణ , సంకురాత్రి నాగేంద్ర చౌదరి ,గణపతినీడి రాంబాబు ,కడలి ఏడుకొండలు ,నరాలశెట్టి వెంకటేష్,నెక్కంటి అరుణ్‌లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వ్యతిరేకంపై అవగాహనార్యాలీ




**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి. సునీత సహకారంతో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్ ) ఏలూరు జిల్లా చైల్డ్ మ్యారేజ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేకంపై ప్రతిజ్ఞను,భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజ్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్.వినోద్ కుమార్ మాట్లాడుతూ 100 రోజుల బాల్య వివాహ వ్యతిరేకంలో భాగంగా ఏలూరు జిల్లాని ఒక సంవత్సర కాలంలో బాల్య వివాహ రహిత జిల్లాగా తయారు చేయాలని లక్ష్యం అన్నారు. బాల్యవివాహం జరుగుతుందని తతెలిసిన యెడల చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి,వార్డు కార్పొరేటర్, వార్డు మహిళా సంరక్షణ అధికారి, వార్డు సెక్రటరీ,బాల్య వివాహ నిరోధిక అధికారులకు సమాచారాన్ని అందించాలని కోరారు. హై స్కూల్ హెచ్ఎం జి.సునీత మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు మంచి విద్యను చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఉండాలని, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం,అభివృద్ధికి ఆటంకం అన్నారు. ఈ ప్రతిజ్ఞలో పిడి పి.అరుణ,ఎం.ఇందిరా పాఠశాల సిబ్బంది,జి.రాజ్యలక్ష్మివిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## లక్ష్మణేశ్వరం సొసైటీలో రూ.1కోటి 13 లక్షల రైతు నేస్తం అందజేత



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని లక్ష్మణేశ్వరం సొసైటీ ఆధ్వర్యంలో 17 మంది రైతులకు రైతు నేస్తం రుణాల చెక్కులను అందజేశారు. మంగళవారం సొసైటీ చైర్మన్ చాగంటి పార్థసారథి కోటి 13 లక్షల 20వేల రూపాయలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు, అభివృద్ధి కోసం పాలకవర్గం పనిచేస్తున్నట్లు తెలిపారు.

దాల్వా సీజన్ ప్రారంభంలో అందజేసిన ఈ సొమ్ము పెట్టుబడికి ఎంతో ఉపయోగపడుతుందని పార్థసారథిఅన్నారు. ఈ కార్యక్రమంలో పర్సన్స్ దొంగ రామలక్ష్మి, గుండు బోయిన వెంకటేశ్వరరావు, సీఈవో ముదునూరి సత్యనారాయణరాజు, అకౌంటెంట్ దాసరి శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణకు ప్రజల్లో అనూహ్య స్పందన



**– వైసిపి అధినేత,మాజీ సిఎం జగన్ సారధ్యంలో త్వరలో గవర్నర్‌కు అందజేత**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జంగారెడ్డిగూడెం పట్టణ,మండల కమీటీల ఆధ్వర్యంలో జెట్టి గురునాథరావు కార్యాలయం వద్ద మంగళవారం చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయరాజు అధ్యక్షతన,ముఖ్య అతిధులుగా మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు జెట్టి గురునాథరావు,మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర కుమార్,పట్టణ అధ్యక్షులు కర్పూరం గౌవరయ్య గుప్తా,సీనియర్ నాయకులు బి విఆర్ చౌదరి,మేడవరపు విద్యాసాగర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు,రాష్ట్ర పార్టీ నాయకులు కుక్కల ధర్మరాజు,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంభం విజయ రాజు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ ఇంచుమించు పూర్తయిందని అన్నారు. స్థానిక మండల,పట్టణ అధ్యక్షులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల నుండి ప్రజల వద్ద సేకరించిన సంతకాల ప్రతులను స్వీకరించడం జరిగిందని, వీటిని త్వరలో జిల్లా అధ్యక్షులు వారికి,రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి అందజేస్తామని అనంతరం గవర్నర్ వద్దకు చేరతాయి అన్నారు. ప్రజల వద్ద సంతకాలు సేకరించిన నాయకులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ప్రజలు వ్యతిరేకించారన్నారు. మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వపరంగా నడపాలని అనేకమంది తమకు తెలియజేశారని జగన్ చేపట్టిన ఈఉద్యమం పూర్తిస్థాయిలో విజయవంతం అయిందని ఆయన అన్నారు.

ఈకార్యక్రమంలో గురజాలపార్థసారథి,కనికళ్ల ప్రసాద్, మల్లీడి.బాబీ, బావన ఋషి,మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయు లు,యువ నాయకులు జెట్టి సత్యఆదిత్య,పెద్దలు పిపిఎన్ చంద్రరావు, బత్తిన చిన్న,వామిశెట్టిహరిబాబు, కొప్పుల రవి, వనచర్ల లింగస్వామి,జంగా కమలాకర్ రెడ్డి, వందనపు వెంకటేశ్వరరావు,కుర్రు రవి,ఉమర్ మహమ్మద్ షరీఫ్, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ‘కోట’ మండలంలో 9 వేల సంతకాల సేకరణ



**– మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల వెల్లడి**

**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలని ఆలోచన చేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ వైసీపీ కోటి సంతకాల సేకరణకు పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు ఆదేశాల మేరకు మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో కామవరపుకోట మండలంలో కోటి సంతకాల సేకరణ ప్రతి పంచాయతీలోనూ జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా రాయంకుల మాట్లాడుతూ పార్టీ కన్వీనర్ విజయరాజు ఆధ్వర్యంలో మండలంలో ఇప్పటికే 9 వేలకు పైగా సంతకాలు సేకరించి.. వాటిని డిజిటలైజేషన్ చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించిందన్నారు. సంతకాల సేకరణకు సహకరిస్తోన్న ప్రతి వైసీపీ నాయకుడు, కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ స్పందన చూస్తుంటే ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైందని.. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయాలన్న ఆలోచన ఇప్పటకి అయినా ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. బుధవారం ఈ సంతకాల పత్రాలను చింతలపూడిలో కన్వీనర్ విజయరాజు సమక్షంలో రిలీజ్ చేసి.. తర్వాత పార్టీ నాయకత్వానికి అందజేస్తామన్నారు. చింతలపూడి కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న వైసీపీ నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపుఇచ్చారు. అలాగే జిల్లా స్థాయిలో ఈ నెల 15న ఏలూరులో జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని రాయంకుల పిలుపు ఇచ్చారు.

# మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాలను తనఖీ చేసిన విప్ నాయకర్





**నరసాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మంగళవారం మున్సిపల్,ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీచేశారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఆయనమాట్లాడుతూ పట్టణంలో కొనసాగుతున్న చెత్త డంపింగ్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించానని ,వెంటనే శుభ్రత పనులు మరింత మెరుగుపడేలా తక్షణ చర్యలు చేపట్టాలని,ముఖ్యంగాసానిటరీ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శు భ్రమైన వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన కర్తవ్యమని నాయకర్ స్పష్టం చేశారు.

అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించిన ఎమ్మెల్యే, శుభ్రతపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఆర్డీవో దాసిరాజు, కమిషనర్ ఎం అంజయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. 2047 విజన్ టీంతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తు అవసరాలకు, రాష్ట్ర అభివృద్ధికి ఈ ప్రణాళిక ఎంతో అవసరం అని ఆయన అన్నారు. ఎంపీడీవో నాసరు రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాను ఉత్తర గోదావరి జిల్లాగా మార్చాలి

**– శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుకు వినతి**



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు వారి క్యాంపు కార్యాలయం నారాయణపురం వద్ద వారిని కలిసి జిల్లాను గోదావరి జిల్లాగా లేదా ఉత్తర గోదావరి జిల్లాగా మార్పు చేయుట కొరకు వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు స్పందించి గోదావరి జిల్లాగా తన మద్దతు తెలియజేస్తూ,వారి అనుమతి పత్రాన్ని అందజేశారు.ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేసిన వారు రాజన సత్యనారాయణ (పండు), పిపిఎన్ చంద్ర రావు, పాలపర్తి శ్రీనివాస్, ముప్పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే పితాని



**పెనుగొండ,మేజర్‌న్యూస్ :** ఆచంట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన మాజీ మంత్రి, రాష్ట్ర శాసనసభ కమిటీ చైర్మన్ , ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా పెనుగొండ విశ్వబ్రాహ్మణ సోదరులు కొమ్ము చిక్కాల గ్రామంలో ఆయనను కలిసి శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు మండప్రసాద్ మాట్లాడుతూ “పితాని సత్యనారాయణప్రజలకోసం అంకితభావంతో పనిచేసే నాయకుడు. ఆయన నాయకత్వం ఆచంట నియోజకవర్గానికి ఎప్పటికీ ఆదర్శం.ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ,భవిష్యత్తులో మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో కీలక బాధ్యతలు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. శ్రీ వెంకటేశ్వర స్వామి, కంచి కామాక్షమ్మ, వాసవి మాత ఆశీస్సులు పితాని కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలి” అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు ఉప్పనపల్లి కాసులు, మండా సత్య సూర్య ప్రసాద్, మార్న సూర్యప్రసాద్, రామోజుకృష్ణ కిషోర్, మునబర్తి శివ, అనుపోజు బాల దుర్గాప్రసాద్,తాతోలు వీర వెంకట చారి, ర్యాలీ శ్రీనివాస్, వరద ఆదిశేషు, విశ్వబ్రాహ్మణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ‘కోట’ మండలంలో వైసిపి కోటి సంతకాల సేకరణకు ప్రజల మద్దతు



**కామవరపుకోట, మేజర్‌న్యూస్ :** మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు నేతృత్వంలో అద్భుతంగా జరుగుతుందని మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అన్నారు. పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణకు మండలంలో రాయంకుల ఆధ్వర్యంలో అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు. కోటి సంతకాల సేకరణ జరుగుతున్న తీరును విజయరాజు రామన్నపాలెంలో మండల వైసీపీ కార్యాలయంలో పరిశీలించారు. ఇప్పటికే 7600 పేర్లు నమోదు కాగా మరో 3వేలకు పైగా పేర్లు నమోదు చేయాల్సి ఉందని రాయంకుల విజయ రాజుకు తెలిపారు. విజయరాజు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్‌ను ప్రైవేటీకరణ చేస్తే పేదలకు వైద్య విద్యతో పాటు వైద్యం కూడా దూరమవుతుందని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్‌రావు, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# పంటు నిర్వహణలో అలసత్వం : నిరసన తెలిపిన సిపిఎం



నరసాపురం, మేజర్ న్యూస్ : కనీస ప్రమాణాలు పాటించకుండా గోదావరిపై పంటును నిర్వహిస్తుంటే సంబంధిత ప్రభుత్వాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం స్థానిక పంటురేవులో పంటుల రాక పోకలను నిలుపుదల చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ నరసాపురం టు సఖినేటిపల్లి గోదావరి పంటుపై ప్రయాణం ప్రాణాంతకంగా మారిందన్నారు. ఆదివారం 80 మంది ప్రయాణికులు వివిధ వాహనాలతో గోదావరి మధ్యలో పంటు ఇంజన్ ఆగిపోయి గంటసేపు నిలిచిపోయిందని ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు అన్నారు. ఈ సందర్భంగా పంటులో ఉన్న ప్రయాణికులు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బతికి బట్ట కట్టమని వాపోయారన్నారు.ఇట్లాంటి ప్రమాదకరమైన సంఘటనలు పంటు నిర్వహణలో జరుగుతుంటే సంబంధిత ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని హితవు పలికారు. పంటునిర్వహణలో కనీస ప్రమాణాలు పాటించకుండా పంటు ని ఏరకంగా నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అధిక జనాభాను అధిక వాహనాలను ఎక్కించటం ఏంటి అని ప్రశ్నించారు. ప్రయాణికుల నుండి టికెట్ అధిక ధరలు వసూలు చేస్తున్నారన్నారు. పంటు పాటదారులపై సంబంధిత ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ కరువైందని రెవిన్యూ, పోలీస్, మండల్ పరిషత్ అధికారులు నిరంతర పర్యవేక్షణలో పంటు ను నిర్వహించాలని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, పట్టణ కమిటీ సభ్యులు నోముల కొండ, కోడి లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు గుత్తుల శ్రీరామ్ మూర్తి, కమిటీ సభ్యులు ఎం మల్లేష్,బి అప్పారావు, ఎస్ దుర్గారావు, ఎస్ రాజు, ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి - 10 మంది అరెస్టు



పెదపాడు,మేజర్ న్యూస్ : ఎస్సై కట్టా శారద సతీష్ వారి రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో వెంపాడు గ్రామంలో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. 10 మంది వ్యక్తులను అదుపులోనే తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.17,890 రూపాయలు,10 సెల్ ఫోన్లు,8 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెదపాడు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,సమాచారాన్ని డయల్ 112కు గాని ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637 తెలియచేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ సతీష్ తెలిపారు.

## ఘనంగా మంత్రి పార్థసారధి సతీమణి కమలా లక్ష్మి జన్మదిన వేడుకలు



నూజివీడు, మేజర్ న్యూస్ : నూజివీడు పట్టణం లోని 32వ వార్డులో మంత్రి కొలుసు పార్థసారధి సహధర్మచారిణి కమలా లక్ష్మి పుట్టినరోజు వేడుకలను మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యురాలు గొల్లు దుర్గాదేవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. గొల్లు దుర్గాదేవి మాట్లాడుతూ మంత్రి కొలుసు పార్థసారధి జీవిత భాగస్వామిగా,కుటుంబ రథసారధిగా, మంత్రి రాజకీయ ప్రస్థానంలో తోడుగా,నీడగా, ధైర్యముగా కమల లక్ష్మి వున్నారని అన్నారు. మంత్రి వెన్నంటి నడిపించడమే కాకుండా ఆయన అడుగులను తన అడుగులుగా మార్చుకొని మంత్రి రాజకీయ భవిష్యత్తు కోసం ప్రజాక్షేత్రంలో గడప,గడపకు వెళ్లి ప్రజల్లో తిరుగుతూ, ప్రజలలో మమేకమై, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మంత్రి విజయతీరాలకు చేర్చిన ఘనత కమలా లక్ష్మిదే నని చెప్పారు. ఈ పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ వాకా రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ సీరెడ్డి రవీంద్ర, ప్రధాన కార్యదర్శి దుబ్బిరెడ్డి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి దుబ్బిరెడ్డి నాగేంద్రరావు,వార్డు మెంబెర్ రెడ్డి అనిల్ కుమార్, సిరికి కార్తీక్, సిరికి దివాకర్, పార్టీ నాయకులు జాగాని కోటేశ్వరరావు,పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి గౌషియా బేగం, పార్టీ నాయకులు దుర్గ,పట్టణ మహిళా కమిటీ మెంబర్ చొక్కాకుల గౌరీ,గొంగలగుర్తి మాధవ్ గొంగలగుర్తి శీను, గేదల అప్పారావు, రెడ్డి చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పితానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ నక్క శ్యామల



పెనుగొండ,మేజర్ న్యూస్: ఆచంట నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసి విశేష గుర్తింపు తెచ్చుకున్న మాజీ మంత్రి, రాష్ట్ర శాసనసభ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.పెనుగొండ మేజర్ పంచాయతీ ప్రెసిడెంట్ నక్క శ్యామల సోనీ, సహకార సంఘం పరపతి ఛైర్మన్ నక్క వేదవ్యాస శాస్త్రి కొమ్ము చిక్కాల గ్రామానికి చేరుకుని పితాని సత్యనారాయణను ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు అందించారు.ఈ సందర్భంగా వేదవ్యాస శాస్త్రి మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గ అభివృద్ధి, రహదారి సదుపాయాల మెరుగుదల, పేదల సంక్షేమం కోసం పితాని సత్యనారాయణ చేసిన సేవలు ఎంతో ప్రశంసనీయం అని తెలిపారు.ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ప్రజలకు ఆదర్శమని పేర్కొన్నారు.పితాని సత్యనారాయణ ఆయా ప్రతినిధుల ఆకాంక్షలకు ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో తన వంతు పాత్రను కొనసాగిస్తానని తెలిపారు.

## ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ



ఏలూరు,మేజర్న్యూస్ : ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు,రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 79వ జన్మదినోత్సవం మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవ గురించి వివరిస్తూ 2దశాబ్దాల పాటు ఏఐసిసి అధ్యక్షులుగా పనిచేసిన సోనియా గాంధీ ప్రధాని పదవిని కూడా త్యాగం చేసిన గొప్ప నాయకురాలని, దేశం కోసం తన కుటుంబం మొత్తం ప్రాణ త్యాగం చేసినా ఆత్మస్థైర్యం తో నిలబడి నా ధీరవనిత అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ ఛైర్మెన్ కొమ్మన సాంబశివరావు, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, దండుబోయిన చంద్రశేఖర్, ఆర్‌టిసి ప్రసాద్, వెంకట రాజు, సేవాదళ్ సుబ్బారావు, వేల్పుల వెంకటేశ్వర రావు,బిసి సెల్ వెంకట రమణ, భూషణం ,కుమార్, నజీర్, కెఎస్ఎన్ మూర్తి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మేడేపల్లి రామవరం సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి



వేలేరుపాడు, మేజర్ న్యూస్ : పోలవరం ప్రాజెక్టు ముంపులో లేని రామవరం మేడే పల్లి గ్రామపంచాయతీ లలో తిష్ట వేసిన అనేక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమంలో మంగళ వారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు వినతి పత్రాన్ని అందజేశారు.సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని,పెదవాగు ముంపు వలన పరివాహక ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వినతిలో పేర్కొన్నారు.భూ రికార్డ్ వెబ్సైట్ మూసి వేయడంతో కుక్కునూరు,రామవరం, మేడే పల్లి గ్రామపంచాయతీ రైతులు ఇబ్బంది పడుతున్నారని, పెదవాగు పునః నిర్మాణం చేపట్టాలని విప్పలగుంపు,గొల్లగూడెం ,జిన్నెల గూడెం తదితర గ్రామాల్లో బిటి రోడ్లు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్ కె గౌస్,సిరికొండ రామారావు,డివిజన్ కార్యదర్శి సోయం చంద్రరావు,సర్పంచ్ లు సోదే విజయ,కట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు : జేసి రాహుల్ కుమార్



భీమవరం,మేజర్ న్యూస్ : జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి భీమవరం పట్టణం దిరుసుమర్రు రోడ్డులోని సత్య శ్రీనివాస్ ఎంటర్ప్రైజెస్ ఎరువులు,పురుగుమందుల షాపును మంగళవారం ఆకస్మికం గా తనిఖీ చేసి రిజిస్టర్ ప్రకారం షాపులో ఉన్న స్టాకును, గోడౌన్‌లో వున్న స్టాకును స్వయంగా పరిశీలించారు. రైతులకు యూరియా బస్తాలను అమ్ముతున్న ధరలను బిల్లు బుక్ ద్వారా పరిశీలించి రైతులకు స్వయంగా ఫోన్ చేసి షాపుల నుండి ఎంత ధరలకు కొంటున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రబి సాగుకు ఎటువంటి యూరియా కొరత ఉండదని, రైతులు ఆందోళన చెందవద్దని, అవసరం మేరకు యూరియా కొనుగోలు చేసుకోవాలని ఒకేసారి కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దు అన్నారు.రబి సాగు అవసరాల మేరకు రైతులకు యూరియా బస్తాలను విక్రయించాలని ఎప్పటికప్పుడు అమ్మకాలను రిజిస్టర్లు నమోదు చేయాలని డీలర్‌కు జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్. వెంకటేశ్వరరావు ఏడి కె ఏ ఎస్ ఎస్ శ్రీనివాస్,టెక్నికల్ ఏవో కృష్ణ కాంత్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలు తీర్చడం కొరకే జనవాణి వేదిక





– ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కొరకు జనవాణి వేదిక నిర్వహించి కూటమి ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పిస్తున్నట్లు యంఎల్ఏ చిర్రి బాలరాజు అన్నారు.
మంగళ వారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలను ఒక్కొక్కరి నుంచి స్వీకరించారు.

ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు అధికంగా ఎమ్మెల్యేకు బాధితులు విన్నవించారు.సుద్ద గుంపు, తాటు కురు గొమ్ము కాలనీ,నడిమి గొమ్ము తదితర గ్రామాలను పోలవరం ప్రాజెక్టు కాంటూరు లెవెల్ 41.15లో చేర్చి ఆర్అండ్ఆర్ చెల్లించాలని తరచూ గోదావరి వరదలకు గ్రామాలు మునిగిపోతున్నాయని విన్నవించడంతో సాధ్యమైనంత త్వరగా ఈ సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే అనేక మంది నిర్వాసితులు భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పెన్షన్,తాగునీరు,రోడ్లు తదితర సమస్యలను పరిష్కరిం చాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం చేరుకొని ప్రజా సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరించడమే ధ్యేయమని పేర్కొన్నారు.అశ్వారావు పేట,రెడ్డి గూడెం క్రాస్ రోడ్డు వరకు నూతనగా ఆర్ అండ్ బి తారు రోడ్డు మంజూరుచేసి శంకుస్థాపన చేసినట్లు తెలియజేశారు. పోలవరం ముంపులో లేని రామవరం, మేడే పల్లి గ్రామ పంచాయతీ లను అభివృద్ధి చేయడమే ధ్యేయం అని ఈ ప్రాంతాలలో తాగునీరు,రోడ్లు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీహరి,జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్,మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి పొట్ల మోహన్ దొర,దేవిరెడ్డి సుధాకర్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపిటి సురేష్,సావిలి ఆనంద రావు,టీడీపీ సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకర్, బీజేపీ ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.యస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన




**భీమవరం,మేజర్న్యూస్ :** జిల్లా వ్యవసాయ అధి కారి జెడ్.వెంక టేశ్వ ర రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, మెజి స్ట్రేట్, పిజిఆర్ఎస్ హాల్ నందు సమాచార హక్కు చట్టం – 2005పై అవగాహన సదస్సు జరిగింది.
ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. బి.కృష్ణ,అడ్వొకేట్ వక్తగా వ్యవహరిస్తూ,ఆర్టిఐ – 2005 చట్టంపై సిబ్బందికితగినఅవగాహన కల్పించారు.

# కొప్పర్రు,సరిపల్లి గ్రామాలకు కార్యదర్శుల నియామకం

**నర్సాపురం రూరల్, మేజర్న్యూస్:** మండలంలో కొప్పర్రు, సరిపల్లి గ్రామ పంచాయతీలకు జిల్లా ఉన్నతాధికారులు కార్యదర్శులను నియమించారు. కొప్పర్రు గ్రేడ్ వన్ పంచాయతీకి భీమవరం మండలం తుందుర్రు గ్రామ పంచాయతీలో గ్రేడ్ 2 కార్యదర్శిగా పనిచేస్తున్న కొండవీటి భవాని పదోన్నతి పై కొప్పర్రులో విధుల్లో చేరారు. పోడూరు మండలం జి పోలవరం పంచాయతీలో గ్రేడ్ 3 కార్యదర్శిగా కొనసాగుతున్న కొల్లాటి బెనర్జీ పదోన్నతిపై గ్రేడ్ 2 కార్యదర్శిగా సరిపల్లి పంచాయతీకి వచ్చారు.వీరు ఇరువురు మంగళవారం ఎంపీడీవో నాసరురెడ్డికి నియామక పత్రాలను అందజేశారు.

# జిల్లా అదనపు న్యాయమూర్తిగా గుంటూరు దుర్గాపూర్ణిమ ఎంపిక





**ఏలూరు,మేజర్న్యూస్ :** బార్ అసోసియేషన్ నుంచి ఒక మహిళా న్యాయవాది జిల్లా అదనపు న్యాయమూర్తిగా ఎంపికవటం తొలిసారి అని ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోనే సీతారామ్ పేర్కొన్నారు. ఇది ఒక చరిత్రగా మిగులుతుందన్నారు.జిల్లా అదనపు న్యాయమూర్తిగా ఎంపికైన గుంటూరు దుర్గాపూర్ణిమ ను న్యాయవాదులు మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కోనే సీతారామ్ మాట్లాడుతూ ఈ స్ఫూర్తిని మిగతా న్యాయవాదులు తీసుకుని ఏలూరు బార్ అసోసియేషన్ నుంచి ఇంకా చాలామంది న్యాయమూర్తులుగా ఎంపిక అవ్వాలని కోరారు. ఉపాధ్యక్షులు కృష్ణారావు మాట్లాడుతూ ఎంతో శ్రమిస్తే గాని అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఎంపికవరని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి నోముల రాముడు మాట్లాడుతూ విధి నిర్వహణలో న్యాయవాదుల కష్టాల్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా న్యాయమూర్తిగా ఎంపికైన గుంటూరు దుర్గాపూర్ణిమ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల శ్రమకు ఇది ఫలితం అని పేర్కొన్నారు. కష్టపడితే ఫలితం తప్పక వస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఏలూరు బార్ అసోసియేషన్ కార్యవర్గం, న్యాయవాదులు ఘనంగా ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నారాయణ, ప్రభుత్వ న్యాయవాది సుబ్రహ్మణ్యం, బార్ అసోసియేషన్ కార్యవర్గ కార్యవర్గ సభ్యులు కిషోర్, విజయ్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# 13న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జాతీయ లోక్ అదాలత్‌ను విజయ వంతం చేయాలని లోక్ అదాలత్ ఛైర్మన్ 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా అన్నారు. ఈనెల13న జరుగుబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు కక్షిదారుల మధ్య రాజీ అవ్వటానికి కృషి చేయాలనీ పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. కేసుల రాజీకి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశం లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సూర్య కిరణ్ శ్రీ, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఈ. అన్నామణి, తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్, రూరల్ పోలీస్, గణపవరం పోలీస్, చేబ్రోలు పోలీస్, నల్లజర్ల పోలీస్, పెంటపాడు పోలీస్, నిడమర్రు పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఫుడ్ ఆఫీసర్ నారాయణ అనే పేరుతో బ్లాక్ మెయిల్ కాల్స్

– ఎంఇఓలు,హెచ్ఎంలు అప్రమత్తంగా ఉండాలి : డిఇఓ

**ఏలూరు,మేజర్న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలోభారీగా అవకతవకలు జరుగుతున్నా యని విద్యార్థుల తల్లితండ్రులు తమకు ఫిర్యాదు చేస్తున్నారని ఫుడ్ ఆఫీసర్ నారాయణ అనే పేరుతో మండల విద్యాశాఖాధి కారులు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 091 70754 19890,091 8595652399 నంబర్లతో బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యా శాఖాధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణ అనే వ్యక్తి తాను ఫుడ్ ఆఫీసర్ అని మీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని, మీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే మీపై ఉద్యోగం తొలగింపు వంటి క్రమశిక్షణా చర్యలు తీసుకొనే అవకాశం ఉందని అన్నారని తెలిపారు. అలా ఫిర్యాదు చేయకుండా ఉండాలంటే తమకు కొంత మొత్తం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని,విద్యా శాఖకు చెందిన ఉపాధ్యాయులు,సిబ్బందికి 091 7075419890,091 85956 52399 నుండి లేదా ఏ నెంబర్ నుండైనా ఇటువంటి ఫోన్ వచ్చిన వెంటనే మీ ఫోన్ లో రికార్డింగ్ చేసుకొని, విషయంను సంబంధిత జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వారికి నేరుగా లేదా లిఖితపూర్వకముగా ఫిర్యాదు చేయాలనీ డీఈఓ చెప్పారు.బ్లాక్ మైలర్లకు ఎటువంటి సొమ్ము చెల్లించవద్దని, వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలనీ డీఈఓ సూచించారు.

# సమాచార హక్కు చట్టంపై ఇరిగేషన్ కుడి కాలువ సర్కిల్ అవగాహన ర్యాలీ






**ఏలూరు,మేజర్న్యూస్ :** సమాచార హక్కు చట్టం 2005 పై ఏలూరులో పి. ఐ.పి.ఆర్.ఎం.సి సర్కిల్ ఇంజనీర్లు,ఉద్యోగులు ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పర్యవేక్షణ ఇంజనీర్ వారి సూచనల మేరకు సమాచార హక్కు చట్టంపై ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పించేందుకు జల వనరుల శాఖ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ సర్కిల్ ఏలూరు వారి ఆధ్వర్యంలో ఇంజనీర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.సమాచార హక్కు చట్టం తెలుసుకోవడం మీ హక్కు, చెప్పడం ప్రభుత్వం బాధ్యత అనే నినాదంతో అల్లూరి సీతారామరాజు స్టేడియం నుండి పాత బస్టాండ్ వరకు కార్యక్రమం కొనసాగింది.
ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. ఏ.ఏ, పి.ఐ.ఓ, ఏ.పి.ఐ.ఓ లు కార్యాలయంలో అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహించారు.

# పారిశ్రామిక పార్కులకు ప్రాధాన్యం : ఎంపీ పుట్టా మహేష్



**ఢిల్లీ /ఏలూరు, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా మొత్తం 4,597 పారిశ్రామిక పార్కులు ఉండగా, అందులో అత్యధికంగా 638 పారిశ్రామిక పార్కులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని పారిశ్రామిక పార్కుల వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఆయా రాష్ట్రాల విధానాలకు అనుగుణంగా వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబడుతున్నాయని, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం, పరిశ్రమలు ,అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం, ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు ద్వారా కేంద్రం తన వంతు తోడ్పాటు అందిస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. ఎంపీ పుట్టా మహేష్ కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ సహా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చెయ్యబడ్డ పారిశ్రామిక పార్కుల వివరాలను మంత్రి సభకు వెల్లడించారు. రాష్ట్రంలో ముఖ్యంగా జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు,పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రిని కోరారు.

# నిర్మాణాల నాణ్యతలో రాజీ పడొద్దు

**- అధికారులకు సూచించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** రహదారి నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడవద్దని అధికారు లకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు.ఆంధ్ర రాష్ట్రం బోర్డర్ నుంచి పట్టిసీమ వరకు నిర్మిస్తున్న 365 బిబి జాతీయ రహదారిలోని తాటాకులగూడెం వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపనులనాణ్యత, సాంకేతిక ప్రమాణా లపై జాతీయ రహదారి విభాగాధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. శాసన సభ్యులతో పాటు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పాల్గొన్నారు.

## మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో నోట్ బుక్స్ వితరణ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ పరకాల రాయ రామ్మోహన్ క్లబ్ సేవ సంస్థ వారు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ గ్యారెంటెడ్ ఫౌండేషనల్ లీటరాసీ అండ్ న్యూమరాశీ పోగ్రామ్ సంబంధించిన విద్యార్థులు రాయటం, చదవడం. చిన్నపాటి లెక్కలు చేయటం, ప్రభుత్వ పాఠశాల చదివి విద్యార్థులందరికీ బేసిక్స్ తప్పనిసరిగా వచ్చేలాగా చేయడం కోసం ఈ నోట్ బుక్స్ బహూకరించారు.ఈ కార్యక్రమం 75 రోజులు కార్యాచరణ ప్రణాళిక, ఉదయం సిలబస్ బోధించి, మధ్యాహ్నం ఎఫ్ ఎల్ ఎన్ బోధన చేస్తారని చెప్పారు.

# క్రీస్తు పుట్టుక ఎంతో పవిత్రమైనది



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** క్రీస్తు పుట్టుక ఎంతో పవిత్రమైనదని శక్తివంతుడైన ఏసుక్రీస్తు మానవులను రక్షించుటకు ఈ లోకానికి వచ్చారని వాక్య సందేశకులు రెవ.డాక్టర్. ఎల్. ఎస్. ఎం ఫౌండర్ డైరెక్టర్ ఎం.ఈ దేవసహాయం తెలిపారు. స్థానిక మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ ఫెలోషిప్ 20 వ ఐక్య ఫ్యామిలీ క్రిస్టమస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ కుమార్ పాల్ కార్యక్రమాన్ని నడిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవసహాయం మాట్లాడుతూ భయానికి భయం పుట్టించే శక్తి ఏసుక్రీస్తుకి ఉందని అన్నారు. సర్వ లోకాన్ని రక్షించుటకు ఏసుక్రీస్తు లోకానికి వచ్చారని తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు మతాన్ని స్థాపించడానికి కాదని ప్రేమను స్థాపించడానికి వచ్చారని ఆయన చెప్పారు.బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ కమిటీ అధ్యక్షులు పలివెల దావీదు, కార్యదర్శి కొప్పుల దానియేలు,కోశాధికారి పోలోజు దావీదు టి పాల్, జార్జిముల్లర్,జోసపు. అలెగ్జాండర్. బషీర్ పౌల్, పాస్టర్ అమర్తల యేసు పాదం, మండల పాస్టర్స్ కుటుంబాలు వివిధ ప్రాంతాల నుండి పాస్టర్లు హాజరయ్యారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**యలమంచిలి,మేజర్ న్యూస్ :**స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మానసిక వికలాంగుల దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు నిర్వహించారు విద్యాశాఖ అధికారిణి ఆవిడి శ్రీవాణి మాట్లాడుతూ వైకల్యం శారీరానికి గాని మనసుకు కాదన్నారు సమాజంలో ప్రతి ఒక్కరు సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగుల పిల్లలను గౌరవించాలన్నారు జిల్లా స్థాయిలో ఆటల పోటీల్లో గెలుపొందిన ఉ నమట్ల ధనుష్ కరుణశ్రీ,త్రో బాల్ ,పరుగు పందెం గెలిచారు.వారికి గోల్డ్ మాడెల్స్ సర్టిఫికెట్‌లు, మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు గిఫ్ట్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈ డివి ప్రసాద్ బహుమతస్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సురేష్ బాబు, నెంబర్ వన్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నెక్కంటి శ్రీదేవి ఎంపీపీ ఎస్ఆర్యపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు,కోలుకులూరి భవాని కెర్టికర్. దుర్గా భవాని సిఆర్ఎంటి ప్రకాష్ మహాలక్ష్మి కిరోసా.వెంకటేశ్వరరావు యలమంచిలి విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోకో రైతుల నాణ్యత ప్రమాణాలపై అవగాహన సదస్సు



**పెదవేగి,మేజర్‌న్యూస్:** మండలంలోని జగన్నాధపురం, కొండలరావుపాలెం గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలోకోకో రైతులకు నాణ్యతా ప్రమాణాల పై అవగాహనా కార్యక్రమం జరిగింది.కోకో గింజలను గుట్ట పద్ధతిలో చెక్క అల్లలపై పోసుకొని 6 రోజులకు ఖచ్చితంగా పులియబెట్టాలి. ఈ 6 రోజులలో 3వ రోజన ఉండలను తిరి,6వ రోజున తప్పన సంగా కలియబెట్టాలి. తరువాత 3 నుండి 4 శాతం 7శాతం వచ్చి వరకు రోజులు, వరకు ఎండ బెట్టాలి.ఈ నాణ్యతతో ప్రమాణాలు పాటించే నిమిత్తంగా ప్రభుత్వం వారు ఉదాన శాఖ ద్వారా 35.1, మినరల్ ప్యాకింగ్ హౌసెస్ ను కొకో రైతులకు అంద చేయటం జరుగుతుంది. ఈ పథకంలో ప్లాస్టిక్ క్రేట్స్, పాలీషిట్స్, చెక్క పెట్టెలు అందజేయడం జరుగుతుంది. అదే విధంగా 'ప్యాక్ హౌస్' 'సోలార్ కోకో డ్రయర్లను కుండా కై నిర్మించుకునే రైతులకు ఉదాన శాఖ ద్వారం రాయితీ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మూధవిలత (సైంటిస్ట్, విజయ వాణి కె.సంతో ష్, ఏలూరు ఉదాన సహాయ సంచాలకులు ఎం.రత్నమాల, హెచ్ ఓ పెదవేగి గ్రామ ఉన సహయకులురమేష్,అభ్యుదయరైతులు, పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో భాగంగా 6వేల పత్రాలు అందజేత



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గల ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ విధా నాన్ని విడనాడాలని, ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.వైసిపి ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాల రావు (గోపి)కి ప్రజలు నుండి సేకరించిన 6వేల సంతకాల పత్రాలను మంగళవారం వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇన్చార్జి కర్రా జయ సరిత, అందజేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావ.., వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, వైసిపి బిసి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు, జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్, సివియర్ నాయకులు రామానుజుల చిన మదు,రాపాక శివకుమార్, పసుపులేటి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం సరిగ్గా అందుతుందా?



**- ప్రభుత్వాసుపత్రిలో ఆరా తీసిన విప్ నాయకర్**

**నరసాపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ ఆసుపత్రికి ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం ఆసుపత్రికి చేరుకున్న ఆయన వైద్య పరీక్షల కోసం వచ్చిన పేదలతో మాట్లాడి వైద్యం సరిగ్గా అందుతుందా ? డాక్టర్లు సిబ్బంది మర్యాదగా మాట్లాడుతున్నారా? ఇక ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలపండి అని ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరంఆసుపత్రి ప్రతి విభాగాన్ని పరిశీలిస్తూ డాక్టర్లు, నర్సులు విధుల్లో సమయానికి ఉన్నారో లేదో వ్యక్తిగతంగా తనిఖీ చేశారు.అత్యవసర విభాగం నుండి ఔషధాల పంపిణీ కేంద్రం వరకు అన్ని సేవల పనితీరును పరిశీలించారు.శుభ్రత, పరిశుభ్రత రోగులకు అందుతున్న వైద్యసేవల స్థాయి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. చికిత్స నాణ్యత, డాక్టర్ల స్పందన, సిబ్బంది ప్రవర్తనపై రోగుల అభిప్రాయాలు విన్నారు.వెంటనే పరిష్కరిం చవలసిన అంశాలను సంబంధిత విభాగాధిపతులకు ఆదేశించారు. ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలు అందించడమే తన ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే నాయకర్ స్పష్టం చేశారు. ఆరోగ్య రంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంస్కరణలు తీసుకువస్తామని అన్నారు.